For Private Circulation Only

సంచిక 4, సంపుటి 4 జులయ్ 2011

శ్రీ రామ చంద్ర మిషన్®

# India ECHOES
ONE WORLD ONE HUMANITY



## చెన్నై

### స్కాలర్‌షిప్ ట్రయినింగ్ ప్రోగ్రాం ఫర్ ఇండియా (16-24 ఏప్రిల్)

మాస్టరు, ప్రారంభోత్సవ సమావేశంలోనూ, ముగింపు సమావేశంలోనూ, రెంటిలోనూ కూడా విచ్చేసారు. ఈ రెండు సమావేశాల్లోనూ కూడా ప్రసంగం చేసారు. ప్రారంభ సమావేశంలో మాస్టరు ఇలా అన్నారు, "కాబట్టి, సహజ మార్గ బోధనలో అతి ప్రాణప్రదమైన అంశం ప్రాణాహుతి. నన్ను నమ్మండి, ప్రాణాహుతి అనేది ఒక శిక్షణా ప్రక్రియ, ఇది 'ప్రాణస్య ప్రాణః' అనే ప్రాణానికే ప్రాణమైన దాన్ని అందించే ప్రక్రియ. ఇది గురువు అనుగ్రహాన్ని, శక్తినీ ప్రసారం చేసే ప్రక్రియ కూడా." ముగింపు సభలో, ఆయన, జాగ్రత్తగా వినాలనీ, విన్నది మన నిత్యజీవితాల్లో అమలు చేయవలసిన అవసరం గురించి నొక్కి చెప్పారు. మాస్టరు, ఇతర వక్తలు ఇక్కడ యిచ్చిన ప్రసంగాలను తన కాటేజీ నుండి సిసిటివీ ద్వారా ప్రత్యక్షంగా చూసారు.

### బాబూజీ మహాసమాధి రోజు: ఏప్రిల్ 19, 2011

మాస్టరు పెందరాళే లేచి, అల్పాహారం తీసుకోకుండానే తీరిక లేకుండా ప్రిఫెక్టులను తయారు చేస్తూ, ఈ–మెయిళ్ళు చెక్ చేసుకుంటూ ఉన్నారు. ఆయనకు ఉదయం సత్సంగం నిర్వహించే ఉద్దేశమే లేదు, కాని ఆశ్రమం అంతా మాస్టరు సత్సంగ్ నిర్వహిస్తారన్న వార్త అందరీ నోటా ఉండటం విని, ఆశ్చర్యపడ్డారు; అయినా సత్సంగ్ నిర్వహించటానికి నిర్ణయించారు. ఆయన ధ్యాన మందిరంలోకి ప్రవేశించారు గాని, పూలదండలు తయారుగా లేకపోవడం మూలాన, అవి వచ్చే వరకూ వేచి ఉండాలని నిశ్చయించారు. దాదాపు 15 నిమిషాలు ఆ మెట్లదగ్గరే వేచి ఉండి అక్కడే కూర్చున్నారు. దండలు వచ్చిన తరువాత మాస్టరు మెట్లెక్కి, లాలాజీ–బాబూజీ చిత్రపటాలకు దండలనలంకరించి ఆ తరువాత సత్సంగ్ నిర్వహించారు.

### బాబూజీ మహారాజ్ జన్మదినోత్సవాలు

ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు, ఏప్రిల్ 29 నుండి మే 1 వరకూ, రోజూ సత్సంగులు ఉదయం 7:30 గంటలకు, సాయంకాలం 5:00 గంటలకు జరిగాయి. సుమారు 4000 మంది అభ్యాసులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. మాస్టరు మూడు రోజులు ఉదయం సత్సంగం నిర్వహించారు. ప్రతీ సత్సంగం దాదాపు గంటంపావు సేపు జరిగింది; మే 1 వ తేదిన జరిగిన చివరి సత్సంగం గంట ఇరవై అయిదు నిముషాల సేపు జరిగింది.

ఏప్రిల్ 30 అనే శుభప్రదమైన రోజున మాస్టరు ఎనిమిది వివాహాలను జరిపించారు. ఇద్దరు సోదరి అభ్యాసులు భజనలను ఆలపించారు. మాస్టరు అనేక పుస్తకాలను, ఆడియో–వీడియో సీడీలను విడుదల చేసారు. ఆయన మనుమడైన భార్గవ్, జూలై 24 న విడుదల కాబోయే మాస్టరు చిత్రాలకు సంబంధించిన ప్రకటన ఒకటి చేసారు. గజిబోలో ఏర్పాటు చేసిన ఈ ఫొటోల ప్రదర్శనను తిలకించటానికి మాస్టరు వెళ్ళారు. ఆశ్రమన్నంతటినీ ఆయన సందర్శిస్తూండగా సన్నని జల్లు అందగా పడింది.

సాయంకాలం 6:30 గంటలకు హైదరాబాదు కేంద్రానికి సంబంధించిన అభ్యాసులు ఒక చక్కటి నాటకాన్ని ప్రదర్శించారు. సాధకుడు తన ఆధ్యాత్మిక యాత్రలో సరైన ఎంపిక ఏ విధంగా చేసుకోవాలో, సందేహము, బద్ధకం, దురభిమానం, భయం, కోపం వంటివి కలుగజేసే అవరోధాలను ఏ విధంగా ఉన్నత లక్షణాలైన విశ్వాసం, ప్రేమ, సహనం, క్రమశిక్షణ, సంకల్పశక్తి అనే వాటితో అధిగమించవచ్చో అన్న సందేశాన్ని ఈ నాటకం ద్వారా వెలిబుచ్చారు. ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయిన ధ్యానమందిరంలో వాళ్ళ జట్టు చాలా బాగా ప్రదర్శించడం జరిగింది. అందరి హృదయాలనూ స్పృశించగలిగింది. మాస్టరు ఆ తరువాత దీనిలో పాల్గొన్న వారందరితో తన కాటేజీలో కాసేపు ముచ్చటించారు. మే 1 వ తేదీ సాయంకాలం చెన్నై సెంటరుకు చెందిన భ్యాసులు బుద్ధుని జీవనం మీద ఒక నాటకాన్ని ప్రదర్శించారు. మాస్త్రా దీన్ని కూడా సిసిటీవీ ద్వారా చూసారు.

ఈ మూడు రోజుల ఉత్సవం మే 1 సాయంకాలంతో ముగిసింది, కాని మాస్టరు మనపై చేసిన ఆధ్యాత్మిక కార్యం మన హృదయాల్లో స్థిరపడి, తప్పక పురోగతిని సాధిస్తుంది. మాస్టర్ "గాయత్రి"కి ఒక్కరోజు కోసం వెళ్ళి, ఆ తరువాత రోడ్డు మార్గంలో మే 3 వ తేదీన బెంగుళూరు బయల్దేరారు.






సంచిక 4, సంపుటి 4 జులయ్ 2011

శ్రీ రామ చంద్ర మిషన్®

ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్

## అడీజె సెమినార్

బెంగుళూరు, మే 3 నుండి 14, 2011 వరకు



గత ముప్పై ఏళ్ళల్లో మిషన్ చాలా పెద్దగా ఎదిగింది. మాస్టర్ మిషన్ యొక్క నిర్వాహణా వ్యవస్థాపరమైన మార్పులు తీసుకురావటానికి చొరవ తీసుకుంటున్నారు, తద్వారా సహజ మార్గ బోధనా-పద్ధతుల యొక్క పవిత్రతను సంరక్షిస్తూ, సమర్ధవంతంగా సేవలనందించాలన్నదే సంకల్పం.

ఈనాడు ప్రపంచంలోనే అగ్రశ్రేణిలో ఉన్న మేనేజ్‌మెంట్ మేధావుల్లో ఒకరైన డా. ఐచాక్ అడీజె ను మన సంస్థను పునర్నిర్మాణం చేయటానికి నియోగించడం జరిగింది. "పరంధాం"లో సహజమార్గంలోని వైవిధ్యాన్ని ప్రతినిధులుగా ఒక పాతిక మంది అభ్యాసులను ఎంపిక చేసి వాళ్ళకు డా.అడీజె తోనూ, మాస్టరుతోనూ తీవ్రమైన ఆలోచనా ప్రక్రియ ద్వారా మార్గదర్శనం చేసారు.

భవిష్యత్తులో శ్రీ రామ చంద్ర మిషన్ మరియు దాని అనుబంధ సంస్థల యొక్క నిర్వాహణా వ్యవస్థను పునర్నిర్మించడానికి అడీజె పద్ధతిని, మన సంస్థకు తగినట్లుగా అన్వయించడం జరిగింది. నూతన నిర్వాహణా వ్యవస్థ ఈ క్రింది ఉద్దేశాలతో నిర్మించడమైనది:

- ఆధ్యాత్మికాన్వేషకులకు అందించే ఆధ్యాత్మిక సహకారాన్ని బలోపేతం చేయడం,
- సంస్థలో సమిష్టి కృషిని, సేవాస్ఫూర్తిని సంరక్షించడం,
- ఆధ్యాత్మిక ప్రయోజనానికి అవరోధించని మచ్చలేని సంస్థను సృష్టించడం, చివరిగా,
- మాస్టరుపై పెరుగుతూ వస్తున్న నియంత్రణా భారాన్ని తగ్గించడం.

### ఈ ఆలోచనా ప్రక్రియ మూడు ప్రధాన పరిణామాలకు దారి తీసింది:

సహజ మార్గాన్ని భవిష్యత్తులోకి తీసుకువెళ్ళగలిగే నిర్వహణా వ్యవస్థను రూపొందించడం, మాస్టర్ తన ఆశయాన్ని నెరవేర్చడానికి ఒక గ్లోబల్ సర్వీస్ టీమ్‌ను (గ్లోబల్ సేవా జట్టును) ఎంపిక చేయడం.

సహజ మార్గ్ సర్వీస్ అనే లిఖిత సమ్మతి పత్రాన్ని తయారు చేయడం, ఇందులో ఇక్కడ జరిగిన ఆలోచనా ప్రక్రియల సారం ఉంది, దీన్ని మాస్టరుతో సహా పాల్గొన్నవారందరూ సంతకాలి చేసారు.

ప్రేమ-సేవల పట్ల పునరంకిత భావాన్ని ప్రకటించడం. "ప్రేమ మన మంత్రం, మన పని, మన ప్రార్థన!" అన్నారు మాస్టరు ఈ సందర్భంగా. సేవ గురించి మాట్లాడుతూ, "మన ఉద్ధరణ సాధ్యమయ్యేది కేవలం నిస్వార్థ సేవ ద్వారానే!" అన్నారు.

మాస్టరు యొక్క ప్రత్యక్ష మార్గదర్శకత్వంలో, నేరుగా వారిచ్చే ఆదేశాలతోనూ, ఈ సంస్థను మరియు విశ్వవ్యాప్తంగా ఉన్న ఇతర అనుబంధ సంస్థలను నడిపించే బాధ్యత ఈ జట్టుదే.

### బెంగుళూరు

మాస్టర్ నాట్రంపల్లి నుండి మధ్యాహ్నం సుమారు 2:15కు బయల్దేరి బెంగుళూరులోని క్రెస్ట్ కు సాయంకాలం 5:00 గంటలకు చేరుకున్నారు. ఆయన్ను ప్రసాదం నైవేద్యం సమర్పించి, ఆ తరువాత కొంత విశ్రాంతి తీసుకున్నారు. ఆ తదుపరి గోల్ఫ్ కార్ట్‌లో జరుగుతున్న నూతన ఎకడెమిక్ బ్లాక్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఆ తరువాత సత్సంగ్ నిర్వహించారు.

మరునాడు ఉదయం సత్సంగ్ తరువాత , మాస్టర్ గోల్ఫ్ కార్ట్‌లో వెడుతూ మార్గానికి ఇరువైపులా నిలబడిన అభ్యాసులతో మాట్లాడారు. ఇంచుమించు ఒక గంట సేపు అభ్యాసులతో మాట్లాడుతూ గడిపారు. కొంత సమయం తరువాత మాస్టర్ నగరంలోకి బయల్దేరారు. "పరంధాం"లో 5 వ తేదీ నుండి జరుగబోయే అడీజె సిమినార్‌కు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. అక్కడ జరుగుతున్న పని యొక్క నాణ్యతను మెచ్చుకుని, మొత్తం అక్కడ జరుగుతున్న ఏర్పాట్ల పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేసారు.



### గ్లోబల్ సర్వీస్ టీమ్

| | |
|---|---|
| పి. ఆర్. కృష్ణ | ఆధ్యాత్మిక కార్యక్రమాలను రూపొందించుట |
| సంజేయ్ భాటియా | ప్రెసిడెంట్, లాలాజీ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటి |
| సంతోష్ శ్రీనివాసన్ | ఆధ్యాత్మిక శిక్షణ అందించడం |
| రిషభ్ కొఠారీ | సభ్యత్వ సేవలు |
| చక్ శ్రీ ప్రసాద | మెరుగుపరచే కార్యక్రమాలను కొనసాగించడం |
| రాజేంద్ర సింహ్ రాథోడ | ఆధ్యాత్మిక సేవ, ఇజీడియా |
| పౌల్ ఎమ్. యూల్ | ఆధ్యాత్మిక సేవ, పశ్చిమ దేశాలు |
| నితిన్ గోవిలా | ఆధ్యాత్మిక సేవ, తూర్పు దేశాలు |
| విలియం పేకాట్ | ఆధ్యాత్మిక సేవ, అమెరికాలు |
| ఎస్. ఎస్. జాగరాజా | ఆధ్యాత్మిక సేవ, సి.ఐ. ఎస్. |
| షరత్ హెగ్డే | కమ్యూనిటీ డెవెలప్‌మెంట |
| సుధీర్ మార్వాహ్ | గ్లోబల్ ఫిక్స్‌డ్ ఎస్సెట్ సప్పోర్ట్ |
| సంతోష్ ఖాంజీ | గ్లోబల్ ఆపరేషన్స్ సప్పోర్ట్ |
| కమలేష్ పటేల్ | ఓమ్బుడ్స్‌మాన్ |

సంచిక 4, సంపుటి 4 జులయ్ 2011
శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్


Erode


Malampuzha

## తమిళనాడు గుండా ప్రయాణం

మాస్టర్ బెంగుళూరు నుండి మే 14 న కృష్ణగిరి ఆశ్రమం చేరుకున్నారు. బెంగుళూరు నుండి, ఇతర చుట్టు ప్రక్కల కేంద్రాల నుండి వచ్చిన అభ్యాసులకు మాస్టర్ సత్సంగ్ నిర్వహించారు. మాస్టర్ ఉత్సాహంగా ఉన్నారు, కొందరు అభ్యాసులతో నవ్వుతూ–నవ్విస్తూ గడిపారు. ఆ తరువాత ఈరోడ్.కు బయల్దేరారు.

మాస్టర్ ఈరోడ్ 12:30 కు చేరుకున్నారు. ప్రయాణంలో అలసిపోయినా కూడా, అక్కడి అభ్యాసులందరినీ చూడగానే ఉత్సాహంగా సంతోషంగా కనిపించారు. కొంత సేపు విశ్రాంతి తీసుకున్న తరువాత సాయంకాలం 4 గంటలకు డైనింగు హాలు ప్రారంభించి, అక్కడ సమావేశమైన సుమారు 1000 మంది అభ్యాసులకు సత్సంగ్ నిర్వహించారు. మాస్టర్ అభ్యాసీల పిల్లలను ఎవరైతే పన్నెండవ తరగతి పూర్తి చేసారో వారందరికీ సత్సంగులో కూర్చొని ధ్యానం ప్రారంభించటానికి అనుమతినిచ్చారు. ఆ తరువాత మాస్టర్ సెంటర్–ఇన్చార్జితోనూ, ప్రిఫెక్టులతోనూ ఆశ్రమ అభివృద్ధిని గురించి చర్చించారు.ఈరోడ్ నుండి వాహనాల వరుస తిరుప్పూరు డి.జె. పార్కు బయల్దేరి సాయంకాలం 6 గంటలకు చేరుకున్నారు.

మాస్టరు 15 ఉదయం, రాబోవు జన్మదినోత్సవాల కోసం తాత్కాలిక ధ్యానమందిర నిర్మాణానికి ప్రారంభోత్సవం చేసారు. ఉదయం 6:40 కి క్రొత్తగా నిర్మించిన డార్మిటరీ హాలు ప్రారంభించారు. ఆ విశాలమైన నిర్మాణం అంతా తిరిగి అక్కడ ప్రారంభించటానికి ఉంచిన బాబూజీ బ్యాక్‌డ్రాప్‌ను చూసి అభినందించారు. ఆ తరువాత 7 గంటలకు సత్సంగ్ నిర్వహించారు, మరొకసారి మనకు సత్సంగుకు ముందుగానే తయారై ఉండాలన్న సందేశమిచ్చినట్లుగా. ఆ తరువాత ఆ డార్మిటరీకి "అమైతి నిలయం" అని పేరు పెట్టారు అంటే శాంతికి నిలయమని అర్థం. ఈ సందర్భంగా, సుమారు 6000 మంది అభ్యాసులు, కేరళ నుండి 600 మంది అభ్యాసులతో సహా హాజరయ్యారు.

ఆ తరువాత కొంత సేపు విశ్రాంతి తీసుకున్న తరువాత ఆయన చాలా ఉత్సాహంగా ఉన్నారు, చుట్టుప్రక్కల కేంద్రాలను సందర్శించటానికి ప్రణాళికలేస్తూ. LMOIS చెన్నై, నుండి ప్యాసయ్యి వెళ్ళిపోయే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా విడుదల చేసే సూవనీర్ కోసం, ఒక సందేశాన్ని వ్రాసారు. మాస్టరు చాలా విస్తృతంగా యిచ్చే ధోరణిలో కనిపించారు, ఆయన్ని అలా మాట్లాడుతూ, పనిచేస్తూ, పరిపూర్ణమైన ప్రేమతోనూ, తనను గురించి అస్సలు ఆలోచన చెయ్యకుండా, ముఖ్యంగా ఈ వయస్సులో తన ఆరోగ్యాన్నీ, అవసరాలనీ లెక్కించకుండా ఉండే తీరును చూస్తే అద్భుతంగా తోచింది.

> "మొక్కకి నీళ్ళూ ఎలాగో, పిల్లలకు విద్య అలాగ.
> మొక్క పూర్తిగా ఎదగి, వికసించి, తన సౌరభాలను పెదజల్లాలంటే, సూర్యరశ్మి (విజ్ఞత) ఎంతో అవసరం.
> ఆ సూర్యుడే ఆ ప్రేమే అంటే!!"

సాయంకాలం, మాస్టరు డి.జే. పార్కు చుట్టూ తిరిగి, జులై ఉతసవాల సన్నాహాలను ప్రత్యక్షంగా సమీక్షించారు. ఆయన అక్కడి "ఆరాం డోర్మ్" ను చూసారు, నూతన మెడికల్ సెంటరును నిర్మించబోయే ప్రదేశాన్ని కూడా సందర్శించారు. మాస్టరుకు మెడికల్ సెంటర్ ప్లాను చూపించగా మాస్టరు "ఇది నా వద్ద ఉండనీయండి" అని తీసుకున్నారు. ఆ తరువాత సాయంకాలం 5:30 గంటలకు, అక్కడ సమావేశమైన అప్పటికే 30 నిమిషాల సేపు నిశ్శబ్దంగా, లోతైన వాతావరణంలో వేచిఉన్న అభ్యాసులకు సత్సంగ్ నిర్వహించారు

.16 తేదీ ఉదయాన్నే మాస్టర్ మాళాప్పుజ్జా రెట్రీట్ కేంద్రానికి బయల్దేరారు. అక్కడ కాటేజీ ఎనెక్స్ ను ప్రారంభించి, అల్పాహారం తీసుకుని, అభ్యాసులతో సుదీర్ఘ చర్చ చేసి అక్కడ వేచి ఉన్న సుమారు 500 మంది అభ్యాసులకు సత్సంగు నిర్వహించారు. ఆ తరువాత మధ్యాహ్నం 12:45 కు కోయంబత్తూర్ బయల్దేరారు.

మాస్టర్ నాచిపాళయం ఆశ్రమం చేరుకున్నారు, అక్కడ భోజనం చేసి కొంత సేపు విశ్రమించారు. సాయంత్రం 4 గంటల్కు అక్కడ సమావేసమైన సుమారు 600 మంది అభ్యాసులకు సత్సంగ్ నిర్వహించిన తరువాత డి.జె.పార్కు, తిరుప్పూరుకు రాత్రి 8:30 గంతలకి తిరిగి, చేరుకున్నారు.


Tiruppur


Kangeyam


Dindigul


Trichy

మాస్టరు 17 మధ్యాహ్నం, తిరుప్పూరుకు 30 కిలోమీటర్ల దూరంలో కాంగేయం అనే కేంద్రాన్ని సందర్శించారు. మాస్టరు ఆ చిన్న కాటేజీ, ధ్యాన మందిరాన్ని ప్రారంబించేప్పుడు అక్కడ ప్రేమించే హృదయాలు చాలా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మాస్టరు ఆసీనులైన తరువాత అభ్యాసులందరూ లోనికి ప్రవేశించారు. మొత్తం సమావేశం అంతా కూడా నిశ్శబ్దంగా ఉండింది. మాస్టరు అభ్యాసులతో, తమిళంలో," ఇంత అమైతిక్కు యెన్న కారణమో?" (ఇంత నిశ్శబ్దానికి కారణం ఏమిటో) అన్నారు. కొన్ని క్షణాల తరువాత మాస్టరే సమాధానమిచ్చారు, "కొంజెం మున్నేత్రమాగి ఇరుక్కుథేన్రు అర్థం" (అంటే కొంచెం పురోగతి ఉందని అర్థం) అన్నారు. సాయంత్రం 1700 మంది అభ్యాసులకు సత్సంగు నిర్వహించారు. ఆ తరువాత 6:30 కు తిరిగి డి.జే. పార్క్ చేరుకున్నారు.

18 వ తేదీ ఉదయం డి.జె. పార్క్ నుండి బయలుదేరి 8:30 కు డిండిగల్ ఆశ్రమానికి చేరుకున్నారు. అక్కడ ధ్యాన మందిరాన్ని ప్రారంభించి దానికి "దయా ఆశ్రమం" అని పేరు పెట్టారు. అల్పాహారం తరువాత, అక్కడ ప్రారంభోత్సవానికి హాజరైన 250 మంది అభ్యాసులకు సత్సంగు నిర్వహించారు.

మాస్టర్ డిండిగల్ నుండి 11 గంటలకు ట్రిచీ బయల్దేరారు. మాస్టర్ కారు కదులుతూండగా ఒక అభ్యాసి మాస్టరు సీటు బెల్ట్ కట్టుకోమని గుర్తు చేయడం జరిగింది. మాస్టరు ఉత్సాహంగా, "మిమ్మల్ని చూసిన ఆనందంలో సీటు బెల్టు పెట్టుకోటం మరచిపోయాను" అన్నారు. మాస్టర్ మాటలు అభ్యాసీలకు మరింత సంతోషాన్ని, తేలికదనాన్ని యిచ్చాయి.

మాస్టరు ఒంటిగంటకు ట్రిచీ చేరుకున్నారు. సుదీర్ఘమైన ప్రయాణం తరువాత మాస్టరు కొంత విశ్రాంతి తీసుకుని, నిర్వాహణా విషయాలను చూసుకున్నారు. సాయంకాలాలు అప్పుడప్పుడు ఆరుబయటే సినిమాలు చూస్తూండేవారు. ఆదివారం నాడు సత్సంగ్ నిర్వహించడానికి మాస్టర్ ఆశ్రమానికి వెళ్ళారు. ఒక అభ్యాసి తన ప్రార్థనకు ఎంత అద్భుతంగా సమాధానం వచ్చిందో చెప్పాడు. దానికి మాస్టరు, "ఎవరు ప్రార్థిస్తున్నారు అనేది కాదు ముఖ్యం, ఎంత శ్రద్ధగా ప్రార్థిస్తున్నామన్నదే ప్రధానం" అన్నారు. పిల్లలు సత్సంగ్ తరువాత ఒక చిన్న కార్యక్రమాన్ని ప్రదర్శించారు. మాస్టరు 23 న 11 గంటల విమానంలో చెన్నైకు ప్రయాణమయ్యారు.

## ఒమేగా స్కూలు పిల్లలతో సత్ఖోల్‌లో

మాస్టరు ఢిల్లీ, మే27 న చేరుకున్నారు. లాలాజీ మెమోరియల్ ఒమేగా ఇంటర్నేషనల్ స్కూలు యొక్క మొట్టమొదటి పన్నెండవ క్లాసు బ్యాచ్ విద్యార్థులకు మాస్టరుతో సత్ఖోల్ ప్రయాణం చేసే అవకాశం లభించింది. ఈ ప్రయాణానికి నమోదు చేసుకున్న విద్యార్థులందరూ ఆర్.కె. పురం ఆశ్రమానికి మే 28 కి చేరుకున్నారు.

ఆ తరువాతి రోజున, మాస్టరు గుడ్‌గావ్ ఆశ్రమంలో నిర్వహించిన సత్సంగులో పాల్గొన్నారు. సత్సంగ్ తరువాత అభ్యాసులందరికీ, నిర్వాహకులు తమ వాత్సల్యాన్ని ప్రకటిస్తూ, ఒక జేబులో పెట్టుకునే అభ్యాసి డైరీ, ఒక పెన్నూ కానుకగా యిచ్చారు. ఆ తరువాత ఆ సాయంకాలం, మాస్టరు ఆర్.కే. పురం ఆశ్రమానికి, పిల్లలల్ను కలవటానికి అకస్మాత్తుగా విచ్చేసారు. వారి కోసం ఒక సత్సంగ్ నిర్వహించారు.

మాస్టరు మే 30 సోమవారం నాడు ఉదయం సుమారు 7 గంటలకు మొరాదాబాద్ బయల్దేరి 11 గం.లకు అక్కడికి చేరుకున్నారు. విద్యార్థులు మొరాదాబాదు ఆయన కంటే వెనుక రావడంలో ఆలస్యం అవడం వల్ల, మాస్టరు వారి కోసం ఆతృతతో ఎదురు చూసారు. పిల్లలు రాగానే తన గదిలో నుండి బయటకు వచ్చి స్వాగతం పలికారు.

అప్పుడు ఆయన భోజనం చేసి విశ్రాంతి తీసుకున్నారు.

మాస్టర్ 3 గంటలకు రుద్రపూర్ బయల్దేరి అక్కడికి 6:45 కు చేరుకున్నారు. ఆయన ఉదయం 9 గంటలకు సత్సంగ్ నిర్వహించారు. ఆయన పిల్లల్తో వాళ్ళకు భోజనం పెట్టే చోటే ఆయన కూడా వాళ్ళతో పాటు భోజనం చెయ్యాలని నిశ్చయించారు. ఆయ్న పిల్లలతో మాట్లాడుతూ చాలా సమయం గడిపారు. ఒక సోదరుడు ఇది ఆధ్యాత్మిక పని అనీ, ఇది భౌతికమైన పని అనీ, ఎలా గుర్తించటం అని ప్రశ్నించాడు. పని పనే, అన్నారు మాస్టర్. పనిని ఆధ్యాత్మికమైన పని అనీ, భౌతికమైన పని అనీ విడదీయలేం. బాత్‌రూం శుభ్రం చేయడం లాంటిది, చెయ్యవలసి వస్తే అది చెయ్యాల్సిందే. ఆ తరువాత ఆయన మనం నాలుగు శక్తులచే కట్టుబడి ఉన్నాం, చరురస్రంలోని నాలుగు కోణాల్లో ఉన్న శక్తుల్లా. ఈ శక్తులేమిటంటే, కుటుంబమూ,

సమాజం, మతం, కోరికలు. ఈ నాలుగు శక్తులూ మనలను లాగుతుండగా మనం మధ్యలో ఉన్నాం. ఈ శక్తుల నుండి మనం విడిపోగానే మనం స్వతంత్రులం మవుతాం. ఆ తరువాత ఆయన విశ్రాంతి తీసుకోటానికి లోపలికి వెళ్ళారు


Delhi


Moradabad


Rudrapur


Satkhol

## సత్ఖోల్

జూన్ 1 వ తేదీన ఉదయం 7 గంటలకు మాస్టర్ సత్సంగ్ నిర్వహించారు. ఆ తరువాత బయల్దేరి ఉదయం 10 గంటలకు సత్ఖోల్ చేరుకున్నారు. వాతావరణం ప్రశాంతంగా, ఆహ్లాదంగా ఉంది. సాయంకాలం మాస్టర్ అభ్యాసుల ప్రశ్నలకు సమాధానమిస్తూ బయట కూర్చున్నారు. ఈ ప్రపంచం ఉన్నది ఆనందించటానికి కాదన్నారు. మనకు పంచేంద్రియాలు ప్రసాదించబడినది, కేవలం నేర్చుకోటానికి, సమాచారం తెలుసుకోటానికి మాత్రమే. కాని వాటిని మనం మన సుఖం కోసమ్ వినియోగిస్తాం. భగవంతుడు మనకు బుద్ధినిచ్చింది దిశను చూపించటానికి, హృదయాన్నిచ్చినది అవసరమైన సంకల్పన్ని యిచ్చి ఆ సరైన దిశలో కదలటానికి.

యించుమించు ప్రతీ రోజూ కూడా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ, జోకులేస్తూ కూర్చొనేవారు. అన్నిటికంటే మించి ఆయన ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని వారిలో జనింపజేసేవారు.

ఒమేగా పిల్లలకు ఒక జ్ఞాపికను యివ్వడం జరిగింది, దాని పేరు, "ఒమేగా నుండీ ప్రేమతో". ఇది సి.డీ.తో సహా ఉన్న ఒక చిన్న పుస్తకం; ఇందులో మాస్టర్ తన చేతివ్రాతతో వ్రాసిన సందేశం కూడా ఉంది.

ఈ యాత్ర ఆఖరి రోజున మాస్టర్ విద్యార్థులతో ఇలా అన్నారు," ఇతరులు మిమ్మల్ని అన్నదాని బట్టి మిమ్మల్ని మీరు ఆ విధంగా ఉన్నారని తీర్మానించుకోకండి. ఇతరులను మిమ్మల్ని ప్రతిబింబించే అద్దాలుగా భావించవద్దు. నేనె ఎలా ఉంటే అలా ఉన్నాను, నేనేవిధంగా ఉండాలో ఆ విధంగా తయారవ్వాలి. మనం ఎలా ఉన్నామో అక్కడి నుండి, మనం ఏ విధంగా తయారవ్వాలో ఆ విధంగా తయారవడం వరకూ చేసే ప్రయాణమే సహజ మార్గ ప్రయాణం."

మధ్యాహ్నం తరువాత 4 వ తేదీన రుద్రపూర్ఞ వ తేదీన ఉదయం సత్సంగ్ నిర్వహించిన తరువాత మొరాదాబాద్ బయలుదేరారు. అక్కడ ఆ రాత్రికి ఉండి 6 వ తేదీ ఉదయం ధ్యానం, అల్పాహారం అయిన తరువాత ఢిల్లీ బయలుదేరి అక్కడికి చేరుకునే సరికి మధ్యాహ్నం 12:30 అయింది. దానితో ఈ యాత్ర పరిసమాప్తి అయింది.

## సింగపూర్

మాస్టర్, జూన్16 వ తేదీ రాత్రికి సింగపూర్ చేరుకున్నారు. ఆయ్న అక్కడ సోదరుడు నితిన్ గోవిలా ఇంట్లో బస చేసారు. చోటు పరిమితంగా ఉండటం వల్ల, ఉదయం పూట విదేశీ అభ్యాసులకు, సాయంకాలం స్థానిక అభ్యాసులకూ సత్సంగులు నిర్వహించారు. సత్సంగుల మధ్య వ్యవధిలో అభ్యాసులు తమలో తాము కలుసుకుంటూ మాస్టర్ కోసం వేచి ఉన్నారు. సత్సంగులన్నీ యించుమించుగా మాస్టరే స్వయంగా నిర్వహించారు. 19 తేదీ ఆదివారం అభ్యాసులందరూ సింగపూర్ ధ్యాన మందిరంలో మాస్టర్లో ఉన్న మరీనా బే సాండ్స్ అనే అద్భుతమైన విశేషమైన నిర్మాణాన్ని చూడటానికి మాస్టరు వెళ్ళారు.

సోమవారం సాయంకాలం, మాస్టర్ ప్రిఫెక్ట్లకు ఒక సత్సంగ్ నిర్వహించి సుమారు 30 నిమిషాల సేపు అక్కడున్న భ్యాసులనుద్దేశిస్తూ ప్రసంగించారు. ఈ సంభాషణల్లోని కొన్ని అంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

- బాబూజీ మహారాజ్ను ఎవరో, మీరు సంపదకు విరుద్ధమా? అని అడిగారు. దానికి బాబూజీ, నేను డబ్బుకు వ్యతిరేకిని కాదు. డబ్బు సంపాదించటం అనేది ప్రతిభలకు సంబంధించిన విషయం, కాని నది లాగే డబ్బు కూడా ప్రవహించాలి. మీకు అవస్రమైనది తీసుకుని మిగిలినదాన్నంతా ప్రవహించనివ్వాలి.
- కాబట్టి సహజ మార్గ సారం అంతా సమతుల్యత గురించే – జీవితానికి నాణ్యతను కల్పించడం, జీవితానికి విలువలను తోడు చేయడం, సమకూర్చుకోటం గాక తయారవడం మీద దృష్టిని పెట్టడం.
- క్రమశిక్షణ ప్రేమలో నుండి రావాలి. సహజ మార్గ ప్రత్యేకత ఏమిటంటే ధ్యానం ద్వారా, మాస్టర్ పట్ల మన హృదయాల్లో ప్రేమను సృష్టించడం జరుగుతుంది, అది పెరిగి, ఆ ప్రేమే మనలను క్రమశిక్షణలో పెట్టాలి.
- ప్రతీ మొక్కా కూడా తన వేగంతో తాను పెరుగుతుంది. అన్నీ కలిసి పెరగాలనుకోకూడదు. కేవలం వరద వచ్చినప్పుడే నీటి మట్టం ఒకే స్థాయిలో ఉంటుంది, కాని అది ప్రాణాంతకం. ఇది తనంతట తానే ఎదగాలి. మనం ఎవరిపైనా ప్రేమను బలవంతంగా రుద్దలేం.

మాస్టరు 22 మధ్యాహ్నం మలేశియన్ ఆశ్రమాన్ని, ఏశియన్ సెమినార్ను ప్రారంభించటానికి, మలేశియాకు ప్రయాణమయ్యారు.


LMOIS students with Master at Satkhol



Singapore

# జూలై 24 ఉత్సవాలకు సన్నాహాలు

## సహజ మార్గ భండారాల పరమార్థం

మాస్టర్ మనకు తరచు, సహజ మార్గంలో తన తొలిరోజుల అనుభవాలను గురించి గుర్తు చేస్తూంటారు; అప్పుడు షాజహాన్‌పూర్‌లోని బాబూజీ మహారాజ్ యొక్క నిరాడంబరమైన నివాసంలో ఒక భండారాకు ముప్పై మంది పాల్గొన్నారని చెప్తూంటారు. ఆ పాల్గొనేవారి సంఖ్య ఇప్పుడు, తిరుప్పూరులోని డైమండ్ జుబిలీ పార్క్ వంటి ప్రదేశంలో యాభై వేలకు పెరిగింది. మన మాస్టర్లు చేసిన అమోఘమైన కార్యానికి ఇది ఒక సూచిక, ఇప్పుడిప్పుడే వారి కార్యం కనిపించేలా వెలుగులోకి వస్తోంది.

జూలై 24, 2006 న రాయ్‌పూర్‌లో మాస్టర్ యిచ్చిన ప్రసంగంలో భండారాల యొక్క ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని గురించి తెలియజేస్తూ ఈ క్రింది అంశాలను ప్రస్తావించారు:

- ...భండారాలు పండుగల్లా జరుపుకోటానికి కాదు, కొంత పండుగ వాతావరణం ఉన్నప్పటికీ కూడా. భండారాలు కేవలం ఆనందించటానికి కాదు. కాని ముఖ్యంగా అత్యద్భుతమైన ఆధ్యాత్మిక దివ్య కృపతో నిండిన సంధర్భాల్లో, మనలో సృష్టించబడిన అంతరంగ స్థితిని, ఆనందించడానికి మాత్రం అనుమతి ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ సంధర్భాలను మన ఆధ్యాత్మిక పురోగతికి తప్పక వినియోగించుకోవాలి. ప్రతి ఒక్కరూ కూడా ఇక్కడ మనము అందరితో కలసి గడిపే ఈ సమయం అంతా కూడా దివ్య గురుదేవుల సంపూర్ణస్మరణలో ఉండాలి.

- ... ఈ విషయం, లక్ష్యం, ధ్యేయం నుండి ప్రక్కకు జరిగాము అని అంటే దాని అర్థం, మనం కేవలం మన వనరులను వృథా చేస్తున్నట్లే, అనవసరమైన లక్ష్యాల కోసం ప్రాకులాడుతూ సమయాన్ని వృథా చేసుకోటమే అవుతుంది. సమోసా అంటే నాక్కూడా ఇష్టమే, కాని ఇక్కడ ప్రసంగాలు జరుగుతూండగా, సమోసా అయిపోతుందేమోనని, క్యాంటీనులో గుమికూడ రాదు.

- ... మీరు ధ్యానించే సమయాల్లోనూ, (ప్రసంగాలను వింటున్నప్పుడూ, సోదరీ సోదరులు అందించే మధురమైన సంగీతాన్ని వినేటప్పుడూ) చాలా ఏకాగ్రత అవసరం. అప్పుడు మన ఆత్మలు నృత్యం చేయాలి మన శరీరాలు కాదు.

- ... భజన్ (అంటే భక్తిగీతం) అనేది మనలో ప్రేమకీ, భక్తికీ సంబంధించిన భావాలను కలుగజేయటానికి. మనం సరైన ఏకాగ్రతతో గనుక కూర్చొని విన్నట్లయితే, వీటికి ఆ దైవానుగ్రహాన్ని క్రిందకి మనపై వర్షించే విధంగా తీసుకురాగల సమర్థత కలిగినవి.

- ... మరొక సందేశంలో, ఆనందం లేని చోట ఆధ్యాత్మికత ఉండదని బాబూజీ మహరాజ్ అన్నారు. కాని ఆనందాన్ని ప్రదర్శించకూడదు; హృదయంలో ఉంచుకోవాలి, లోలోపలున్న ఆనందం, లోలోపల పొంగి పొరలుతున్న స్ఫూర్తి, అది మనలను మనకు తెలియని, మనం ఎప్పుడూ చూడని, మనం అనుకునే బ్రైటర్ వర్ల్డ్ అనే ప్రపంచానికి తీసుకుపెళ్ళగలదు, అది తాత్కాలికమే అయినప్పటికీ కూడా.

- ... ఇటువంటి సందర్భాల్లో నేను కోరేదేమిటంటే, కేవలం విజ్ఞతతోనే కాదు, కేవలం దృష్టిని సారించడమే కాదు, మొత్తం మీ ఆత్మను, శరీరాన్నీ, మనస్సునూ, అన్నిటినీ ఒక్కటిగా చేసి, ఈ అస్తిత్వం నుండి మనం వర్ణించలేని మరో అస్తిత్వానికి, (ఇది, మనం ధ్యానానికి కూర్చుంటున్న ప్రతీసారీ అనుభూతి చెందుతున్నాం, దాన్ని తెలుసుకోవాలనుకున్న వారందరమూ కూడా) మార్గదర్శకత్వం వహించి తీసుకుపెడుతున్న ఆ మహానుభావునిపై కేంద్రీకరించాలి.

http://www.sahajmarg.org/literature/online/speeches/the-real-purpose-of-bhandaras




మాస్టర్ గారి జన్మదిన వేడుకలకు తిరుప్పూర్, డైమండ్ జూబ్లీ పార్క్‌లో ఏర్పాట్లు శర వేగంగా సిద్ధమవుతున్నాయి. ధ్యానమందిరం, వసతి కొరకు టెంట్లు, క్యాంటీన్ ఏరియా, ఇతర సదుపాయాల నిర్మాణాలు జరుగుతున్నాయి. నీటికొరత సమస్య ఎప్పుడూ ఉన్నందున అందుకు అవసరమయ్యే ప్రణాళికలు వేయడం ఎప్పుడూ ఒక సవాలుగానే ఉంటుంది. టాయ్లెట్ వసతులలోని ప్లమ్బింగ్ ను పరిశీలించి మరమ్మత్తులు పూర్తి చేయడం జరిగింది. ఉత్సవానికి అవసరమయ్యే విద్యుత్తును, మరియు అదనపు విద్యుత్తుకు అవసరమయ్యే పరికరాల కొరకు ప్రణాళిక సిద్ధం చేయడమైనది. అక్కడ ఉన్న వలంటీర్లు తామీ కార్యంలో పాల్గొంటున్నందుకు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మాస్టర్‌తో, మనమందరమూ భండారాలో కలుసుకున్నప్పుడు ఆ ప్రదేశం మొత్తం వాతావరణం ఎంతగా మారిపోతుందో గదా అని, తలచుకుని సంభ్రమాశ్చర్యాలతో ఉన్నారు. మనలో ప్రతీ ఒక్కరూ భండారాలో పాల్గొనే వీలుగా మనలను మనము సిద్ధం చేసుకుని," ప్రేమలో క్రమశిక్షణ" అన్న భండారా నినాదం పై మనమందరమూ ఆత్మ పరిశీలన చేసుకోవాలి.


## బాబూజీ మహరాజ్

"మన మిషన్‌కు మాస్టరు జన్మదినోత్సవం చాలా ప్రత్యేకమైన రోజు. దీన్ని మనం పూజ్యభావంతోనూ, ప్రేమ భావంతోనూ జరుపుకోవాలి. ఆధ్యాత్మిక అభిలాషులు ప్రతి ఒక్కరూ కూడా, అత్యున్నత గమ్యానికి చేర్చగల ఇటువంటి దివ్యమైన మార్గదర్శకుడిని ఈ జన్మలో కలుసుకోగలిగినందుకు తను ఎంత అదృష్టవంతుడో గ్రహించాలి. ఇది మన సాధనా ప్రక్రియలో చాలా ప్రత్యేకమైన తరుణం: తన హృదయాన్నంతా విప్పి తన కృతజ్ఞతను చాటుకోటానికి శిష్యుడికి అందించే అవకాశం."

శుక్రవారం, ఏప్రిల్ 30, 2004ఉదయం 10 గం.లకు
విస్పర్స్ ఫ్రమ్ ది బ్రైటర్ వర్ల్డ్







# పూజ్యబాబూజీ మహారాజ్ 112 వ జన్మదిన మహోత్సవాలు.

మన పూజ్య బాబూజీ మహారాజ్ జన్మదిన వేడుకలు భక్తి-శ్రద్ధలతో దేశమంతటా జరుపుకున్నారు. ఒక నివేదిక –


Gulbarga


Hubli


Durgapur

## ఉత్తర కర్ణాటక

గుల్బర్గా, సేడమ్, చిత్తాపూర్, షోరాపూర్ మరియూ హుమ్నాబాద్‌ల నుండి వచ్చిన దాదాపు 300 మంది అభ్యాసీలకు గుల్బర్గా ఆశ్రమం ఆతిధ్యాన్ని అందచేసింది. బాబూజీ మహారాజ్ జీవితంపై చిత్రీకరించిన "బీయింగ్ విత్ హిమ్" అనే ఆడియో సీడి ను, బాబూజీతో తమకు కలిగిన అనుభవాలను అందరితో పంచుకోవడం, ఆయన జీవితానికి సంబంధించిన విషయాలపై ఒక క్విజ్ కార్యక్రమాన్ని, మాస్టర్ ప్రసంగంతో కూడిన ఒక వీడియోను ఈ కార్యక్రమంలో భాగంగా చేర్చడమైనది. ఈ రోజంతా అభ్యాసీలు దివ్యకృపలో తేలియాడిన అనుభూతి పొందారు.

ధార్వాడ్, బేలూర్, గడగ్, పుద్కల్కట్టి, సిర్సి, కుక్నూర్, రాణెబెన్నూర్, కల్లూర్ ప్రాంతాల నుండి దాదాపు 250 మంది అభ్యాసీలు హుబ్లీ ఆశ్రమంలో ఉదయాన జరిగిన సత్సంగానికి హాజరయ్యారు. అత్యంతప్రభావవంతముగా ఉన్న ఆ సత్సంగము అనంతరము బ్రేక్ఫాస్ట్ తదుపరి "ఎ జర్నీ ఇన్ ది టైమ్" సీడీను ప్రదర్శించడం జరిగింది. బాబూజీ మహారాజ్ జీవితాన్ని ఆధారంగా తీసుకుని బాబూజీ మహరాజ్, మాస్టర్ల జీవితాల్లోని సంఘటలను వర్ణిస్తూ యువత ప్రదర్శించిన ఒక నాటకాన్ని, బాబూజీ చిత్రాలను ప్రదర్శిస్తూ ఉన్న ఒక స్లైడ్ షో "ఫేస్ ఆఫ్ ది ఎస్సెన్స్" ను ఏర్పాటు చేశారు. సాయంకాలం క్విజ్, పిల్లల కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం సత్సంగంతో ఆ రోజు కార్యక్రమాలు ముగిసాయి. భండారాకు సరి సమానమైన వాతావరణము ఆ రోజంతా అక్కడ వ్యాపించి ఉంది.

భాల్కి, చాంగ్లేర్, థానాకుస్నూర్ల నుండి బీదర్ ఆశ్రమానికి దాదాపు 127 మంది అభ్యాసీలు చేరుకున్నారు. ఆ రోజు జరిగిన కార్యక్రమం అంతా బాబూజీ మహరాజ్ జీవితముపై వారి భోధనలపై దృష్టి సారించడం జరిగింది. సో. హీరాలాల్ చవాన్ మాట్లాడగా సో. పండరీనాథ్ బాబూజీభోధనలపై,వారు సూచించిన ముఖ్యాంశాలపై ఒక క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## దక్షిణ కర్ణాటక

బెంగుళూరు బణశంకరి ఆశ్రమంలో బాబూజీ మహరాజ్ కు సోదరులు పెరుమాల్, సుబ్రమణ్య బి. జి.లు, సోదరీలు వసంత కుమారి, మాధురీలు ఘనమైన నివాళులర్పించారు. బాబూజీ మహరాజ్ జీవితాన్ని వారి బోధనలను ముఖ్యాంశాలుగా ఎంపిక చేశారు. భౌతికప్రపంచంలోని గురువు పనిచేయు తీరుకు, జీవితంలోని అనుక్షణం శిష్యునిపై తల్లి చూపేటటువంటి వాత్సల్యాన్ని చూపు ఆధ్యాత్మిక గురువుకు నడుమ గల లోతైన భేదాన్ని వక్తలలో ఒకరు వెలికి తీసారు. సో. శ్రీనివాస్, సుబ్రమణ్యాలు ఏర్పాటు చేసిన క్విజ్ కార్యక్రమము అభ్యాసీలలో ఉత్సాహాన్ని రేకెత్తించే విధంగా ఉండడమే కాకుండా ఉన్నతమైన ప్రేరణను కలిగించేదిగా ఉన్నది. మధ్యాన్నము బాబూజీ పై కల ఒక వీడియోను ప్రదర్శించగా ఆరోజు కార్యక్రమాలు సాయంత్రపు సత్సంగముతో ముగిసినవి.

కొల్లేగాల్ ఆశ్రమంలో జరిగిన ఈ ఉత్సవాల్లో సుమారు 41 మంది హాజరయ్యారు. వారిలో టి. నర్సీపుర అభ్యాసీలు కూడా ఉన్నారు. సో. మధుసూదన్, మహదేవగౌడ, శివకుమార్, మహదేవస్వామి లు, సోదరులు అలమేల్మంగ, ధనలక్ష్మి లు ఈ సంధర్భంగా మాట్లాడారు. ఈ ఉత్సవసమయమంతటా దివ్యత్వముతో ఏకత్వ భావనను అందరూ అనుభూతి చెందారు.

## పశ్చిమ బెంగాల్

ఏప్రిల్ 29 సాయంత్రం సత్సంగం ఈ కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. మరునాడు కోల్కతా, బుర్ద్వాన్, పనగర్, రాణీగంజ్, అసన్సోల్, బర్న్ పూర్, కజోరా, సియూరి, అండల్, చిత్తరంజన్, బంకుర, సెంటర్ల నుండి దాదాపు 80 అభ్యాసీలు, పిల్లలు దుర్గాపూర్ కు వచ్చారు.సో. యూ ఎస్ మిశ్రా, పరిమాల్ లు, సోదరి కుసుమ్ మెహ్రా లు ఉదయాన జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. తరవాత వీడియో ప్రదర్శన , మధ్యాన్నం అనేకమైన సందేహాలను తీర్చిన ప్రశ్నోత్తరాల సదస్సు జరిగాయి. సాయంత్రము సత్సంగము నిర్వహించడమైనది. 1 వ తేది ఉదయం జరిగిన సత్సంగముతో ముగిసిన ఈ ఉత్సవములో అభ్యాసీలందరూ అక్కడ నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణము నుండి ఎంతో లబ్దిని పొందారు.


Kollegal


Lucknow

## ఉత్తరప్రదేశ్

లక్నో లో ఏర్పాటు చేసిన ఒక రోజు పూర్తి కార్యక్రమంలో 428 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. బాబూజీ జీవితాన్ని తెలిపే వీడియోలను రోజంతా ప్రదర్శించారు. ప్రసంగాలు తరవాత భజనల ఆలాపనలు జరిగాయి. ఆధ్యాత్మిక భోదనలను అంశాలుగా తీసుకుని వివిధ కార్యక్రమాలను యువత, పిల్లలు ప్రదర్శించారు. 5.30 ని.లకు సాయంత్రం సత్సంగంతో ఈ కార్యక్రమం ముగిసింది.


Chinnavallikulam


Jabalpur

## జబల్పూర్, ఎమ్.పి.

ఏప్రిల్ 29 న సుమారు 350 మంది అభ్యాసీలు పాల్గొన్న సాయంత్రపు సత్సంగముతో " ప్రేమలో క్రమశిక్షణ" అంశం తో ఈ ఉత్సవం ప్రారంభమయ్యింది. ( ZIC ) సో. వికల్ప్ మాట్లాడుతూ మనము ఆధ్యాత్మికత మార్గంలో ప్రవేశించి మాస్టర్ గారితో సంభందాన్ని పెంచుకుంటూ ఉన్నప్పుడు,ఆయన పై మన అంతఃచేతనలో వృద్ధి చెందుతున్న ప్రేమ,చేతన స్థాయిలో మనకు ఏ విధమైన సహకారాన్ని అందచేస్తుందో వివరించారు. సో. దీప భరద్వాజ్ 'ప్రేమికుని లక్షణాలు' అనే విషయం పై మాట్లాడుతూ ఒక పదాన్ని సృష్టించారు – "సిస్టమేటిక్ దీవాన్గీ." డా. ఆర్. కే . శ్రీ వాస్తవ, నిజమైన ప్రేమికుడు అప్రయత్నంగా క్రమశిక్షణగా ఎలా ఉంటాడో మాట్లాడారు. సోదరి. సునీతా శుక్లా ప్రేమ, క్రమశిక్షణ రెండూ ఎలా జత చేరి ఉంటాయో వివరించారు. దశ నియమాలను అంశంగా తీసుకున్న ఒక క్విజ్ ప్రోగ్రాము, తరవాత ఆలపింపబడిన భజనలు దివ్య సమక్షాన్ని అనుభూతి చెందుతూ ఆస్థితిలో విలీనమయ్యే అవకాశాన్ని కలిగించాయి. బాబూజీ మహరాజ్ జీవితముపై ఒక సీ డి ను, తరవాత పిల్లలు పాల్గొన్న ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రదర్శించారు. ఆశ్రమాలకు సంబందించిన ఆస్తులను పరిరక్షించి వాటిని భావితరాల వారికి అందచేయవలసిన ఆవశ్యకతను గూర్చి సో. వికల్ప్ ఆదివారం ఉదయము మాట్లాడిన ముఖ్యప్రసంగముతో ఈ ఉత్సవము ముగిసింది.

## దక్షిణ తమిళనాడు

మదురైలో జరిగిన ఉత్సవ వేడుకలో సమీపంలోని సమారు 13 సెంటర్ల నుండి దాదాపు 500 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబూజీ గారి "సత్యోదయం" పుస్తకాన్ని అంశంగా ఎంచుకున్నారు. మధురై, షోలవన్దన్, తేని,బాటలగున్డు, కరైకూడి సెంటలనుండి పాల్గొన్న అభ్యాసీలు కొందరు "సత్యోదయం" పుస్తకంలోని కొన్ని అధ్యాయాలను వివరించారు. మధ్యాన్నభోజనానంతరం మిగిలిన అంశాలను మెలూర్, సింగమ్ పునారి, పరమకుడి, రామనాథపురమ్, మనమధురై, మధుర్రై, శివ గన్ గై సెంటర్ల నుండి వచ్చిన అభ్యాసీలు చేపట్టారు. ఈ కార్యక్రమము సో. పళయినప్పన్, నాగరాజన్, రాధాక్రిష్ణన్ ల ఆధ్వర్యంలో జరిగింది. పాల్గొన్న వారందరు ఆ దివ్య వాతావరణములో బాబూజీ మహరాజ్ ను జ్ఞప్తి చేసుకుంటూ వారి రచనల పట్ల సక్రమ అవగాహనను పొందారు.

విరుద్ధనగర్, చిన్నవళ్ళికుళమ్, అరుప్పుకోట్టై, కరియపట్టి, శివకాశి, సెంటర్ల నుండి సుమారు 30 మంది అభ్యాసీలు చిన్నవళ్ళికుళమ్ ఆశ్రమంలో కలుసుకున్నారు. ఉదయం సత్సంగం అనంతరం సో. స్వామినాథన్ "బాబూజీ మహారాజ్ జీవిత చరిత్ర" ను చదివి వినిపించారు. పాల్గొన్న వారందరూ సాధన, సౌశీల్య నిర్మాణము, విధేయత, అంగీకారము, మరియూ శరణాగతి అనే అంశాలపై తమ తమ భావనలను అందరితో పంచుకున్నారు. వీటిలో ముఖ్యమైనదిగా మిషన్ పనిని తమ పనిగా తలచాలనే భావన అందరిలో తలెత్తింది. సాయంత్రం జరిగిన సమావేశంలో" ప్రేమ" అంశాన్ని ఎంచుకుని సామూహిక చర్చలను నిర్వహించారు. సాయంకాలం జరిగిన సత్సంగముతో ఒక రోజు ఏర్పాటు చేసిన పూర్తి కార్యక్రమాలు ముగిసాయి.


Ahmedabad


Anand

## గుజరాత్

గుజరాత్, ఆనంద్‌లో జరిగిన ఉత్సవంలో సుమారు 83 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. సత్సంగం తరవాత ప్రదర్శించిన సీడి "సీ ఆఫ్ లవ్", అందరినీ బాబూజీ మహరాజ్ కాలానికి తీసుకు వెళ్ళింది. పలహారం అనంతరం విలువలతో కూడిన సందేశాలను తెలుపుతున్న ఒక్కో కధను అభ్యాసిలందరకూ అందచేయడమైనది. వారు తమకు అందచేసిన కథలలోని సారాంశాన్ని వివరిస్తూ తమ భావనలను అందరితో పంచుకున్నారు. ధ్యానం, నిర్మలీకరణ, ప్రార్ధన, నిరంతరస్మరణ, సజీవ గురువర్యుల ఆవశ్యకత వంటి అంశాలపై సామూహిక చర్చలు చేపట్టడం జరిగింది. సాయంకాలం సత్సంగంతో ఆ కార్యక్రమాలు ముగిసాయి.

అహ్మదాబాద్‌లో జరిగిన వేడుకలలో జోన్ 6 - A నుండి దాదాపు 83 మంది అభ్యాసిలు పాల్గొన్నారు. సామూహిక చర్చలు, రూపక ప్రదర్శన, మాస్టర్ గారి ఫోటోల ప్రదర్శన లు ఇందులో భాగంగా ఉన్నాయి. వాతావణం పట్ల శ్రద్ధ, పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఆశ్రమంలో కొన్ని మొక్కలను నాటడం జరిగింది. తరవాత సుదూర ప్రాంతాలలోని సెంటర్లకు,సబ్ సెంటర్లకు ఈ కార్యక్రమాలను అందచేసే వీలుగా వక్తలకు ఒక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

సంచిక 4, సంపుటి 4 జులయ్ 2011
శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్

# యువత కార్యక్రమాలు.

## యువత అభివృద్ధి శిబిరం. ఇండోర్, మ. ప్ర.



ఇండోర్‌లో 17 సం.. వయస్సు పైబడిన యువత కొరకు జూన్ 4,5 తేదీలలో ఒక రెసిడెన్షియల్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మిక ప్రాపంచిక రంగాలలో సాధించే ప్రగతి నడుమ సమతుల్యతను నెలకొలిపే సునిశితమైన నిష్ణతలను యువత పెంపొందించుకోవడానికి తమ వంతు సహాయాన్ని అందచేయాలనేదే ఈ శిబిరాన్ని ఎర్పాటు చేయడంలోని ముఖ్యోద్దేశం.

సాన్వర్, భోపాల్, సోహాపూర్, దేవాస్, రత్లామ్, విదీషా, ఇండోర్ ల నుండి ఈ శిబిరంలో పాల్గొన్న యువత ను ముందుగా వారిని నాలుగు విభాగాలుగా విభజించారు. భావ వ్యక్తీకరణ నైపుణ్యతలు (communication skills) పై ఒక సదస్సును ,తరవాత సమస్యల పరిష్కారానికి అవసరమయ్యే పట్టుదల, ధైర్యాన్ని పెంచుకోవడం, (Developing courage and perseverance in solving problems), సృజనాత్మకతను పెంచుకోవడం, సంకుచిత దృక్పధంతో కాకుండా అన్ని కోణాలలో ఆలోచించడం (developing creativity and thinking out of box), అంశాలపై సదస్సును నిర్వహించారు. సాయంత్రము 'The secret' అనే చలన చిత్ర ప్రదర్శన జరిగింది.

మరునాడు ఆదివారం సత్సంగం అనంతరం సమర్ధత పెంచుకోవడాన్ని ఆధారంగా రూపొందించిన ఉత్సాహవంతమైన కార్యక్రమంలో ఆటలు, టీమ్ వర్క్, టైమ్ మేనేజ్ మెంట్లు అంశాలుగా ఉన్నాయి. వీడ్కోలు సమావేశానికి సో. వికల్ప్ ముద్ర, శ్రేయాస్కర్ చౌదరి లు ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. రోజువారీ జీతభత్యాలతో ఎందరో ఉద్యోగులతో తమ వ్యాపారాలను నడుపుతున్న, యుక్త వయస్సులోని ఈ ఇద్దరు పారిశ్రామిక వేత్తలు, ప్రశ్నలకు సమాధానాలనిస్తూ వాస్తవజీవితంలో తమకు ఎదురవుతున్న పరిస్థితుల్లోని అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమము ఎంతగానో ఉపయోగకరంగా , అవగాహనను కలిగించేదిగా, సాధనా భరితంగా ఉన్నదని పాల్గొన్నవారందరూ భావించారు.

## జోనల్ యూత్ సెమినార్, వడోదరా, గుజరాత్.

వడోదరా సెంటర్ నందు మొదటి సారిగా ఈ కార్యక్రమాన్ని జూన్ 11,12 తేదీలలో నిర్వహించడమైనది. ఇందులో 75 మంది యువత విభిన్న సెంటర్ల నుండి పాల్గొన్నారు. ఉదయం సమావేశం సాధన, సౌశీల్య నిర్మాణం లోని పలు అంశాల పై సామూహికచర్చలు, పాల్గొన్నవారందించే ఉపన్యాసాలు, ప్రశ్నోత్తరాల కార్యక్రమాలతో జరిగింది. మధ్యాన్న సమావేశాలలో దశ నియమాలపై ఒక రూపకాన్ని తయారుచేసి ప్రదర్శించడం కూడా ఉంది. సాయంత్రము ఔట్ డోర్ గేమ్స్ కూడా వీటిలో భాగంగా ఉన్నాయి. అంతే కాకుండా రాత్రి భోజనానంతరం పాల్గొన్నవారు పాటలు, భజనలు పాడుతూ హాస్యోక్తులను అందరితో పంచుకున్నారు. సో. కమలేష్ పటేల్ ' మన సాధన ను ప్రభావవంతముగా ఎలా చేయాలి' అనే అంశం పై మాట్లాడారు.తరవాత జరిగిన ముఖాముఖీ కార్యక్రమం కూడా పాల్గొన్నవారందరికి ఎంతో ప్రయోజనకరంగా ఉంది. తరవాత జరగబోవు యువత సమావేశానికి అంశాన్ని ఎంపిక చేయవలసినది గా అందరినీ కోరగా ' సంకల్పం మరియూ క్రమశిక్షణ ' అంశాన్ని అక్టోబర్ నెలలో జరగబోవు సమావేశానికి ఎంపిక చేయడం జరిగింది.

## యువతకు ఆదివారం నిర్వహించు కార్యక్రమాలు, దోమల్‌గూడ , ఆం. ప్ర.

జనవరి 2011 నుండి ప్రతి ఆదివారం ఉదయం 9.30 గం.ల నుండి 11.30 గం.ల వరకూ యువతకు దోమల్‌గూడ ఆశ్రమంలో, ఎస్, ఆర్ నగర్ ఆశ్రమంలో నిర్వహిస్తుండగా సగటున 20 - 25 మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. యువత మిషన్ గురించి,సాధన గురించి తెలుసుకోవడానికి,ఇటువంటి కార్యక్రమాలు వేదిక ను సృష్టిస్తాయనే ఆలోచన వీటి నిర్వహణ వెనుక గల ముఖ్య ఉద్దేశ్యం. సౌశీల్య నిర్మాణం, డైరీ రాయడం, ఫన్ గేమ్స్, సహజ మార్గ సాహిత్యం పై వర్డ్ పజిల్స్, రోల్ ప్లేస్, స్టోరీ టెల్లింగ్, డమ్ షరాడ్స్, ప్రిసెప్టర్లతో ప్రశ్నోత్తరాల సదస్సు, మొదలైన విభిన్న కార్యక్రమాలను ఇక్కడ నిర్వహిస్తుంటారు. సహజ మార్గ విలువలను. సౌశీల్య నిర్మాణాన్ని యువతలో కలిగించడానికి చేసే ప్రయత్నాలే ఈ కార్యక్రమాలు.

## రెసిడెన్షియల్ క్యాంప్, ఇజీడోర్.

ఇండోర్ లో భావి తరాల అభ్యాసీలు అయిన యుక్తవయస్సు గలవారితో ఆరోగ్యకరమైన సంబంధ బాంధవ్యాన్ని పెంచుకునేందుకు వారికి ఒక క్యాంప్ను మే 21, 22 తేదీలలో నిర్వహించారు. ఒక మెమొరీ గేమ్ ద్వారా వీరు తమను తాము సృజనాత్మకంగా పరిచయం అందరితో చేసుకున్నారు. వారిని ఐదు బృందాలుగా ఏర్పాటు చేసారు. వారందరూ, ముడి వేయడం, షీట్ పై నిలబడి ఉండగా దాన్ని మడవడం, సాంప్రదాయబద్ధమైన ఆట 'కుండను బద్దలు కొట్టడం' పోటీ వంటి అనేకమైన ఆటలలో వాళ్ళందరూ పాల్గొన్నారు. ' నిన్ను నీవు తెలుసు కోవడం', ' లక్ష్యాన్ని ఎంపిక చేసుకోవడం' వంటి సమావేశాలను సోదరి. యామినీ కర్మార్కార్, సో.సునీల్ ఖన్నా లు నిర్వహించారు. సాయంత్రం పిల్లలను దగ్గరలోని ప్రాంతీయ పార్క్ కు తీసుకు వెళ్ళారు. సోదరీల పర్యవేక్షణలో వీరు రుచికరమైన 'పావ్ భాజీని' కూడా వండారు.

మరునాడు ఉదయం కొత్తగా తీసుకున్న SRCM స్థలానికి పిల్లలను తీసుకు వెళ్ళడం జరిగింది. అక్కడ అంతకు మునుపే భారతీయ సాంప్రదాయమైన ఆటలను వీరి కోసం సిద్దం చేసి ఉంచారు. తరవాత రెండు గంటలు పిల్లలందరూ గాలిపటాలను ఎగరవేయడం, సతోలియా , గిల్లీ దండా ఆటలను ఆడుకున్నారు. సోదరి. శశి శర్మ, సో. రాజేష్ రావేర్కర్లు అందించిన 'హృదయం నుండి లేఖ' సమావేశం హృదయాన్ని హత్తుకునేటట్లుగా ఉంది. తన బిడ్డ శ్రేయస్సు కోరుకుంటున్న తల్లి క్షేమసమాచారాన్ని కోరుతూ ఆ బిడ్డకు ఉత్తరం రాస్తుంది. బదులుగా ఆబిడ్డ తల్లికి తన ప్రేమను కృతజ్ఞతను వ్యక్తపరుస్తూ జవాబిస్తుంది. ఈ ఉత్తరాలను వారిరువురూ చదివి వినిపించారు. పిల్లల జీవితాలలో తల్లితండ్రుల పాత్ర ప్రాముఖ్యతను తెలియచేయడమే ఈ భావన వెనుక కల ఉద్దేశ్యం.' పరమాత్మ – నేను ' అనే కార్యక్రమంతో ఈ సమావేశం ముగిసింది.


Vadodara


Indore - Teen camp

# పిల్లలకు వేసవికాల శిబిరాలు

## బాబూజీ మెమోరియల్ ఆశ్రమం, చెన్నై.

మే 6 - 8 తేదీలలో 7 - 13 సం.ల వయస్సు గల పిల్లలకు ఒక శిబిరం ఏర్పాటు చేయగా 70 మంది పిల్లలు ఈ శిబిరానికి హాజరయ్యారు. ఈ క్యాంప్ ఐస్ ను పగలకొట్టడం అంశంతో ప్రారంభమయ్యి తరవాత చేతి పనుల కార్యక్రమాలతో కొనసాగింది. మూడురోజుల పాటూ జరిగిన ఈ కార్యక్రమాలలో శారీరిక వ్యాయామాలు, మాస్టర్ గారిపై పాటలు పాటలు పాడడం, ముఖాముఖీ చర్చలు, ఆశ్రమం మ్యాప్ ను గీయడం, టీమ్ ఎఫర్ట్ ను ప్రోత్సహించే ఆటలు, అన్నింటినీ సాధించగల ప్రేమ ను తెలియచెప్పే ఒక రూపకం, బట్ట సంచుల పై రంగులను వేయడం, వాస్తవ జీవనంలోని ట్రెజర్ హంట్ ను కనుగొనే కార్యక్రమం , క్విజ్ వంటి అనేక కార్యక్రమాలు కూడా ఇందులో పొందు పరచారు. శ్రీ క్రిష్ణ భగవానుని పై ఒకచలన చిత్రాన్ని కూడా ప్రదర్శించడం జరిగింది. ఈ సమ్మర్ క్యాంపు ముగిస్తూ ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పిల్లలందరకూ ఒక కొత్త స్నేహితునిగా ఆదరించాలంటూ ఒక్కోగులాబీ మొక్క ను, జరపబడిన కార్యక్రమాల సీడీ ను బహుకరించారు. ఈ కార్యక్రమం పై తమ అభిప్రాయాన్ని తెలపవలసినదిగా పిల్లలను వారి తల్లి తండ్రులను కోరుతూ ఏర్పాటు చెసిన ముఖాముఖీ సమావేశంతో ఈ కార్యక్రమం ముగిసింది.



Chennai

## వెల్లూర్, తమిళనాడు.

వెల్లూర్ ఆశ్రమంలో మే 28 న 3-15 సం.ల వయస్సు కల పిల్లలకు ఒక క్యాంప్ ను నిర్వహించగా 15 మంది పిల్లలు ఈ క్యాంప్ లో పాల్గొన్నారు. విభిన్న ప్రాంతాల నుండి వచ్చిన పిల్లల నడుమ ఆరోగ్యకరమైన పరిచయాలను పెంచి, విలువలతో కూడిన క్రమశిక్షణ గల జీవితాన్ని గడిపేందుకు వారికి తోడ్పడాలనేదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. వయస్సు ఆధారంగా తీసుకుని వారిని రెండు టీమ్ లు గా విభజించారు. వ్యక్తిగత, సామూహిక, బృందాలుగా కల కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. పాటలు పాడడం, శాస్త్రీయ సంగీతం, యోగ, మొదలైన రంగాలలో తమ వ్యక్తిగత ప్రావీణ్యతను పిల్లలు ప్రదర్శించడం జరిగింది. 'సహజ మార్గం – జీవన విధానము' పై యువత ఒక నాటికను ప్రదర్శించారు. తమ స్నేహితులలో, కుటుంబ సభ్యులలో మార్పును తీసుకు వచ్చే విధంగా మాస్టర్ గారి పట్ల యువతకు గల అంతరంగ తపనను ఈ నాటకము వ్యక్తపరచింది.



Vellore

## హైదరాబాద్.

మే 6 - 8 తేదీలలో హైదరాబాద్ లో నిర్వహించిన సహజ్ క్యాంప్‌లో దాదాపు 90 మంది పిల్లలు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. క్యాంప్‌ను ఒకరినొకరు పరిచయం చేసుకునే కార్యక్రమంతోనూ, మరింతమందిని స్నేహితులుగా చేసుకోవడం తో ఈ క్యాంప్ ను ప్రారంభించడం జరిగింది. మొత్తం చిత్రంలో ఒక భాగాన్ని చూడడం ద్వారా ఆ చిత్రాన్ని గుర్తించే " ఇతర దృక్కోణం " అంశాన్ని ఔట్ డోర్ గేమ్స్ లో భాగంగా చేర్చడం జరిగింది. రెండవ రోజు సమావేశాలలో పిల్లలకు తమ తల్లితండ్రులు గురించి ఎంత వరకు తెలుసు అనే విషయాన్ని వారు తెలుసుకోడానికి 'తల్లితండ్రులు మరియూ స్నేహితులు' అంశాన్ని ఏర్పాటు చేయడమైనది.
సో. అనంత్ తో సీనియర్ గ్రూప్‌కు అభ్యాసీగా ఎలా తయారవ్వాలి అనే విషయంపై మరియు, తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఒక ముఖముఖీ సదస్సును ఏర్పాటు చేయడమైనది. మానవత్వాన్ని ధ్యానం ఎలా భోదిస్తుంది అనే విషయాన్ని సో. శ్రీనివాసరావుగారు చక్కగా వివరించారు. పిల్లలందరకూ " నా గురువర్యులు " పుస్తకాన్ని బహూకరించారు. సో.రుచిత చేసిన నృత్య ప్రదర్శనతో ఈ క్యాంప్ ముగిసింది.



Hyderabad

## రాయ్‌చూర్.

ఏప్రిల్ 14 - 16 తేదీలలో 45 మంది విద్యార్ధులకు సో. లక్ష్మి, సో. నాగవేణిలు మూడు రోజుల క్యాంప్ నొకదానిని నిర్వహించారు. భగవంతుడు, మాస్టర్, ఆరోగ్యకరమైన జీవనము, క్రమశిక్షణ వంటి విషయాలను సరళమైన ఉదాహరణలతో, కథలతో వివరించడమైనది. ఈ అంశాలపై కొన్ని కార్యక్రమాలను సాయంత్రము ఏర్పాటు చేశారు. చివరి రోజున ఆరోగ్యమైన ఆహారపు అలవాట్లు, మర్యాద పూర్వకమైన ప్రవర్తనలు ఆరోగ్యవంతమైన జీవనానికి దారి తీయడానికి సహాయాన్ని అందిస్తాయని సో.డా. బాలసుబ్రహ్మణ్యం, సో.అన్నపూర్ణ లు వివరించారు. ఏప్రిల్ 17 తేదీన ఆదివారం ఉదయం సత్సంగం అనంతరం, విధ్యార్ధులను తల్లితండ్రులను ఆహ్వానించి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడానికి గల ఉద్దేశాన్ని వారికి వివరించారు. వారికి మాస్టర్, మిషన్, మెథడ్‌ల గూర్చి కూడా తెలియచెప్పడం జరిగింది. ఈ వర్క్‌షాప్ సమయంలో పిల్లలు తమకు కలిగిన అనుభవాల గూర్చి కూడా చెప్పడం జరిగింది. మిషన్ పుస్తకాలను అమ్మకానికి ఉంచి, మిషన్ పరిచయాత్మక కరపత్రాలను వచ్చిన వారందరికీ అందచేయడం జరిగింది. తల్లితండ్రులలో కొందరు సాధనను మొదలుపెట్టడానికి ఉత్సాహంతో ముందుకు వచ్చారు.



Raichur

## భుజ్, గుజరాత్.

మే 23 - 28 తేదీల వరకూ 6 - 12 సం. ల వారికి భుజ్ సెంటర్ లో ఒక క్యాంపు నిర్వహించారు. పాల్గొన్న 72 మందిని వయస్సు ఆధారంగా తీసుకుని రెండు గ్రూపులుగా విభజించారు. నైపుణ్యతలను వెలికితీసే విలువల ఆధారంగా కల విభిన్న అంశాలను ఈ క్యాంప్లో చేర్చడమైనది. చివరి రోజున తల్లితండ్రులను ఆహ్వానించి వారికి సంక్షిప్తంగా, మిషన్ గూర్చి మెథడ్ గూర్చి వివరించడం జరిగింది. 45 మందికి పైగా ఈ కార్యక్రమానికి హాజరైన పెద్దలు తమ పిల్లలను ఎంతగానో ప్రోత్సహించారు. స్ధానిక టివి చానల్లో ఈ సమ్మర్ క్యాంప్ ను చూపడం జరూగింది. మాస్టర్ గారి దయ, హృదయపూర్వకంగా తమ సేవలను అందించిన 24 మంది వాలంటీర్లు (వీరిలో కొందరు పిల్లలు కూడా ఉన్నారు) అందించిన సహకారంతో ఈ కార్యక్రమము విజయవంతమైనది.



24/05/2011

Bhuj

## బహ్రైచ్ సెంటర్, ఉ.ప్ర.

బహ్రైచ్ కేంద్రం SRCM లో వేగవంతముగా అభివృద్ధి చెందుతున్న కేంద్రం. ఇది లక్నోకు ఈశాన్యదిశగా నెపాల్ సరిహద్దుకు సమీపంలో 125 కిలో మీటర్ల దూరంలో ఉంది. మిషన్ కు ఈ ప్రాంతానికి నోడల్ కెంద్రం గా పని చేస్తున్న బహ్రైచ్ కేంద్రము ఉ. ప్ర. లోని ఇతర జిల్లాలకు రోడ్డు మార్గం ద్వారా కలపబడి ఉన్నది. బహ్రైచ్ కు ఈ ఆశ్రమ స్థలం 6 కిలో మీటర్ల దూరంలో దాదాపు రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉంది. జూన్ 12న ఆశ్రమ నిర్మాణానికి భూమి పూజ చేయడమైనది. ఈ సంధర్భంగా దాదాపు 100 మంది అభ్యాసీలు హాజరయ్యారు. వారిలో గోరఖ్పూర్ ప్రిసెప్టర్ లు సో. నర్సింగ్, సో. విజయ్ శంకర్లు కూడా ఉన్నారు. గోండా సెంటర్ ప్రిసెప్టర్ సో. బద్రీప్రసాద్ సింగ్ మాట్లాడుతూ ఆత్మ అస్దిత్వాన్ని తెలిపేదే ఆశ్రమం అని, ప్రాపంచిక విషయాల నిమిత్తమై ప్రజలు మందిరానికి వెళితే , అంతరంలోనున్న ఆత్మ ను తెలుసుకోవడానికి, మనము ప్రాపంచికమైన వాటిని వదలుకోవడానికి ఆశ్రమానికి వస్తామని అన్నారు.



## ప్రపంచ పర్యావరణ దినం, జామ్ నగర్.

ప్రపంచ పర్యావరణ దినాన్ని జూన్ 15న అత్యంత ఉత్సాహంతో పాల్గొన్న వాలంటీర్లు, పిల్లలతో జామ్నగర్ ఆశ్రమము జరుపుకున్నది. సో. సచిన్ వ్యాస్ ఇచ్చిన ఉపన్యాసంతో ఈ కార్యక్రమం ప్రారంభమయ్యి తరవాత పిచ్చుక గూడు ను తయారుచేయడంతో కొనసాగింది. పక్షి శాస్త్రాన్ని చదివిన సో. అర్పిత్ డియోమురాటి పిచుక గూడును ఎలా నిర్మిస్తుంది, పక్షులకు ఎలా ఆహారాన్ని అందివ్వాలి, చెట్లను ఎలా నాటాలి అనే విషయాల గురించి మాట్లాడారు. పిల్లలకు వెదురుతో చేసిన పిచుక గూడును, దాని ఆహారాన్ని, ఒక ఫీడర్ను, పైపైకి ఎదిగే మొక్కను బహుమానంగా అందిస్తూ పట్టణ ప్రాంతాలలో పక్షులను ప్రభావవంతముగా ఆకర్షించేలా చేసి పర్యావరణాన్ని ఎలా పరిరక్షించాలో కూడా వారికి తెలియచేప్పారు.

## వారాంతపు కార్యక్రమం, నాట్రంపల్లి, తమిళనాడు.



మే 21, 22 తేదీలలో నాట్రంపల్లి అశ్రమంలో సహజమార్గం – జీవన విధానంపై ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా వెల్లూర్ హబ్ నుండి 45 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ప్రారంభోపన్యాసాన్ని సో. భరత్రాజన్ మాట్లాడారు, తరవాత సాధన ప్రాముఖ్యతను తెలుపుతున్న ఒక ప్రజంటేషన్ ప్రదర్శించడం జరిగింది. సాధన లోని విభిన్న అంశాలపై అభ్యాసీలు తమకు గల భావాలను, అభిప్రాయాలను అందరితో పంచుకున్నారు. వీడియో ద్వారా సహజమార్గ సాధన పై సందేహాలను మాస్టర్ గారు తీర్చడం ఈ కార్యక్రమంలో జరిగిన ముఖ్యాంశం. సో. బాలసుబ్రమణ్యం సోదర భావం విషయం గురించి మాట్లాడారు. తరవాత జీవితం లోని ప్రతీ దశలో సహజమార్గాన్ని అనువర్తింప చేయాల్సిన అవసరాన్ని తెలుపుతూ అందరినీ ఆలోచింపచేసిన సమావేశాన్ని ఒకదానిని నిర్వహించారు.

## హార్ట్ టు హార్ట్, రాయ్పూర్, చత్తీస్గఢ్.

ఏప్రిల్ 24 న రాయ్పూర్ యోగాశ్రమం నందు ఆదివారం సత్సంగం తరువాత 'హార్ట్ టు హార్ట్ ' కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా 37 మంది సోదరీలు ఇందులో పాల్గొన్నారు. వారందరినీ ఎనిమిది విభాగాలుగా విభజించి ఒక్కో బృందానికి ఒక అంశాన్ని ఇచ్చారు. వీరందరూ ఎంతో శ్రద్దగా అంశాన్ని తమ బృందం వారితో చర్చించి, సంప్రదించి తయారు చేసిన పరిశీలనలోని ముఖ్య విషయాలను, ఆయా బృందపు నాయకురాలు చదివి వినిపించడం జరిగింది. సోదరీలు ఇంగ్లీష్ పదం SISTER లోని ఒక్కో అక్షరాన్ని ఎంతో అందంగా చాలా రకాలుగా వర్ణించారు. తమ ఆధ్యాత్మిక భౌతిక రంగాలను సమతుల్యం చేయడానికి దశ నియమాలను పాటించడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. అంతే కాక సహజమార్గాన్ని అవలంభించవలసినదిగా తాము అందరినీ కోరతామని కుడా వారన్నారు. తమ ఆలోచనాసరళి అనుకూల ప్రవృత్తిగా ఉండడంతో జీవితంలో ఎదురయ్యే కష్టాలను దాటగలుగుతున్నామని, తాము సహజమార్గంలో చేరిన తరవాత తమ పిల్లల ప్రవర్తనలో కూడా అనుకూమైన మార్పులు వచ్చాయని మరి కొందరు తెలిపారు. తమ పిల్లలు చదువును కూడా గంభీరంగా తీసుకోవడాన్ని ప్రారంభించి చక్కగా చదువుకుంటున్నారని, తమ పిల్లలు మాస్టర్ గారిని ప్రేమిస్తున్నారని, వాళ్ళు మిషన్ పనులలో చురుకుగా పాల్గొంటున్నారని సోదరీలు తెలిపారు. తమ తల్లితండ్రులు అభ్యాసీలుగా సహజమార్గంతో ముడిపడి ఉన్నందుకు గర్వపడుతూ తాము కూడా అభ్యాసం చేపట్టడానికి తమకు 18 సం.లు ఎప్పుడు వస్తాయంటూ పిల్లలు ఎదురుచూస్తున్నారు. దీనికి జత చేరుస్తూ కొందరు సోదరీలు తమ భావనలను కవిత్వం రూపంలో వెలిబుచ్చారు. మాస్టర్ గారి పై తనకు గల విశ్వాసం నయం కాని జబ్బు పై కూడా తాను విజయాన్ని పొందానని ఒక సోదరి తెలిపింది. కరిగిన హృదయాలతో, కంట తడితో సోదరీలందరూ మాస్టర్ గారిని స్మరిస్తూ తమ భావనలను వ్యక్తపరచేందుకు వీలుగా ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రిసెప్టర్ సోదరి. రజ్నీ దత్తాకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.' హార్ట్ టు హార్ట్ ' కార్యక్రమం పునరుజ్జీవింపబడిన ప్రేమ, భక్తి శ్రద్దలతో ముగిసింది.

## కథల నుండి నేర్చుకోవడం, కె. జి. ఎఫ్, దక్షిణ కర్ణాటక.

కె. జి. ఎఫ్. కోలార్, ముల్బగల్ ప్రచురణల విభాగం వారు, బెంగుళూర్ బృందం వారితో కలసి సుమారు 30 మంది కి ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. సాధనలోని ముఖ్యాంశంగా మిషన్ సాహిత్యాన్ని తప్పక చదవాలంటూ, నిరంతరస్మరణలో ఉండడానికి, జ్ఞానాన్ని పొందడాన్ని లక్ష్యంగా చేసుకుని శ్రద్ధగా ప్రతీ రోజూ నియమానుసారం మాస్టర్ల పుస్తకాలను చదవవలసిన ఆవశ్యకతను ఒక ప్రజంటేషన్ ద్వారా తెలియచేశారు. అభ్యాసీలు తాము ఎంపిక చేసుకున్న భాషలు ఇంగ్లీష్, తమిళం, కన్నడం, తెలుగు లలో కథలను చదివి వినిపించారు. మాస్టర్ గారు చెప్పిన కథలను కూడా చదివి , ఆ కథలలోని నీతి పై చర్చలు జరిపారు.

ఈ సమావేశాన్ని కోఆర్డినేటర్లు విద్యావంతముగా, కుతూహలాన్ని పెంచే విధంగా నిర్వహించడాన్ని చూసి పాల్గొన్నవారందరూ ఈ కార్యక్రమం అనంతరం మిషన్ పుస్తకాలను కొనుగోలు చేయడం జరిగింది.

For Private Circulation Only

సంచిక 4, సంపుటి 4 జులయ్ 2011

శ్రీ రామ చంద్ర మిషన్®

ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్

# కాంతి కేంద్రం

## మదురై ఆశ్రమం.








శ్రీరామ చంద్ర మిషన్ 1975 వ సం.లో మదురై, తెప్పకుళం లోని తస్మస్వామి ఇంటిలో చిన్నగా మొదలైంది. బాబూజీ మహరాజ్ 78వ జన్మ దినోత్సవాన్ని వారి పవిత్ర సన్నిధిలో జరుపుకునే అవకాశం ఈ సెంటర్‌కు కలిగింది. దాదాపుగా 800 మంది అభ్యాసీలు ఈ ఉత్సవానికి హాజరవ్వగా ఇంగ్లీష్, తమిళ భాషలలో ఒక సావనీర్‌ను కూడా ఆ సంధర్భంగా విడుదల చేయడం జరిగింది.

మదురై కేంద్రం 1992 సం.లో ఏప్రిల్ 11, 12 తేదీలలో సిల్వర్ జూబ్లీ ఫంక్షన్ జరుపుకుంది. ఈ సంధర్భంగా మాస్టర్ గారు మాట్లాడుతూ, "కాబట్టి, ఆధ్యాత్మికతలో ప్రవేశించిన వారికి ధ్యానమనేది ఒక గంట కాలం మాత్రమే చేసే భాధ్యత మాత్రమే కాదు. ధ్యానమనేది లక్ష్యాన్ని సాధించడానికి ఏకత్వ భావన కలిగి ఉండే భాధ్యత. మన ప్రాచీనసంస్కృతి లో ధ్యానం శాశ్వతమైన అంశం." ఈ ఉత్సవాల అనంతరం మరియమ్మన్ తెప్పకుళమ్ పశ్చిమ తీరాన ఉన్న డా. గోకుల్నాధ్ ప్రేమ్ చంద్ ఇంటికి ఈ కేంద్రాన్ని మార్చడం జరిగింది.

### మదురై ఆశ్రమ ప్రారంభం

మధురై కేంద్రం అభ్యాసీ సోదరులు మదురై బస్ స్టాండ్ కు, రైల్వే స్టేషనుకు 11 కిలో మీటర్ల దూరం లోని మదురై అలగర్కోయిల్ రోడ్ , సుందర్రాజన్ పట్టిలో గల స్థలాన్ని ఆశ్రమానికై ఎంపిక చేశారు. సుమారు 1992 - 1994 మధ్య కాలంలో దాదాపుగా 2.8 ఎకరాల స్థలాన్ని ఆశ్రమానికి కొనుగోలు చేయడం జరిగింది. ఆ భూమిలో మిగిలిన భాగాన్ని దాతలైన అభ్యాసీలకు కేటాయించడం జరిగింది. మాస్టర్ దీనికి " శ్రీ రామచంద్రపురం " అని పేరు పెట్టారు. తదుపరి మాస్టర్ గారిచ్చిన ధనసహాయంతో అదనంగా 1.50 ఎకరాలు దీనికి జత చేయగా మొత్తం భూమి 4 ఎకరాల 20 సెంట్లు అయ్యింది.

1995 సం. నుండి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కుటీరంలో సత్సంగాలు జరుగుతుండేవి. పక్కా భవన నిర్మాణం అయిన తరవాత 1997 సెప్టెంబర్ 22 న మాస్టర్ దీనిని ప్రారంభిస్తూ 'మాస్టర్స్ ఛాంబర్' అని ఈ భవనానికి పేరు పెట్టారు. వారు ధ్యాన మందిరానికి 'సాధన నిలయం' అని శంకుస్థాపన కూడా చేశారు. 2004నవంబర్ 17 న (10,800) చదరపు అడుగులు గల ఈ ధ్యానమందిరాన్ని ప్రారంభిస్తున్నట్లుగా మాస్టర్ ప్రకటించారు. వేదికపై ఏర్పాటు చేసిన, మాస్టర్ నిలుపెత్తు ఫోటో అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. సగం స్థాయి వరకూ శాశ్వత కట్టడమైన ఈ భవనంలో 1500 మంది కూర్చునే వీలు కలది. మనపాక్కం బాబూజీ మెమోరియల్ ఆశ్రమంలోని పాత డార్మెటరీలు తీసివేయగా వచ్చిన నిర్మాణ సామాగ్రిని మాస్టార్ ఈ ధ్యానమందిరానికి వినియోగించారు.

దీనికి అదనంగా ఒక డార్మెటరీ, క్యాంటీన్, కిచెన్, డైనింగ్ హాల్, స్టడీ ఏరియాలను, పిల్లలకు అవసరమయ్యే సదుపాయాలను కూడా ఇక్కడ నిర్మించారు. 2009 సం. లో ఒక లైబ్రరీను, పిల్లలు ఆడుకునేందుకు వీలైన పరికరాలతో ఒక ప్లే ఏరియాను ఏర్పాటు చేశారు.

చుట్టు ప్రక్కల గల గ్రామస్థులకు గత ఆరు సం.ల నుండి SMSF వారిచే అభ్యాసీ డాక్టర్లు, వైద్య సిబ్బంది కలసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతీ నెల మొదటి ఆదివారంలో నిర్వహిస్తున్నారు.

1992 న సరాసరిగా 65 ఉన్న అభ్యాసీల సంఖ్య ఇప్పుడు ఆదివారం సత్సంగానికి హాజరవుతున్న వారి సంఖ్యతో 450 కు పెరిగింది. మొదటి సారి మాస్టర్ గారు ఈ ప్రాంతాన్ని సందర్శించి ఈ బీడు భూమిని చూసి తన సహజమైన అధికారయుతమైన కంఠంతో ' ఈ భూమిని పచ్చదనం చేయండి' అని అన్నారు. ఆయన దయతో ఈనాడు ఇక్కడ పవిత్రతతో , ప్రశాంతమైన వాతావరణంతో కూడి అందంగా కనులకింపైన దృశ్యాన్ని ఇచ్చే పచ్చని చెట్లతో ఆ ఆశ్రమమంతా నిండి ఉజీది.







To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2011 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.